# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 112 ప్రకాశం, గురువారం 22- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-









క్రైమ్ కౌంటర్ న్యూస్ వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మొహిద్దీన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ అధికార ప్రతినిధి కి జన్మదిన శుభాకాంక్షలు, మీరు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను.

## కొనకనమిట్లలో ప్రభుత్వ భూములపై చెట్ల నరికివేత




క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా... వ్యాపారస్తుల అక్రమ ఆదాయ బాటప్రభుత్వాలు లక్షలు ఖర్చు పెట్టి మొక్కలు పెంచుతుంటే .అధికారుల నిర్లక్ష్యం వల్ల వ్యాపారులకు వరంగా మారిన వైనంఅనుమతులు లేకుండానే చెట్లు నరికి అమ్మకాలు -- అటవీ నిబంధనలకు తూట్లుప్రభుత్వ భూములే లక్ష్యంగా అక్రమ వ్యాపారం -- స్పందించని అధికారులుపర్మిషన్ లేకుండా చెట్ల నరికివేత కొనకనమిట్లలో పర్యావరణానికి ముప్పు

## సాజిద్ కుటుంబానికి న్యాయం చేయాలి!



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, పట్టణంలో గత రెండు రోజుల క్రితం కానిస్టేబుల్ సాజిద్ కు జరిగిన రోడ్డు ప్రమాదానికి కందుకూరు మున్సిపల్ అధికారులు, డివైడర్లు వేస్తున్న కాంట్రాక్టర్ బాధ్యత వహించి సాజిత్ కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పేరుతో జరుగుతున్న పనుల నాణ్యతతో పాటు ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ ప్రజల ప్రాణాలను బలిగొంటున్నారని ఆయన ఆరోపించారు.సాజిద్ మరణంకు కారణమైన మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సాజిత్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు సిపిఐ తోడుంటుందని ఆయన అన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్టరీత్యా నేరం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సుబ్బారావు



క్రైమ్ కౌంటర్ న్యూస్... మార్కాపురం జిల్లా.... మార్కాపురం పట్టణంలోని స్థానిక సాయి బాలాజీ థియేటర్ పరిసర ప్రాంతాలలో మద్యం సేవిస్తున్నట్లు సమాచారం అందడంతో హటాహుటిన ఆ ప్రదేశానికి మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సుబ్బారావు తన సిబ్బందితో కలిసి వెళ్లారు. అనంతరం అపరిశుభ్రం చేసిన ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారావు మాట్లాడుతూ, నివాసాల నడుమ బహిరంగంగా మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా ఆకతాయిలు బహిరంగంగా మద్యం సేవించి గొడవలు సృష్టిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని ఆ ప్రాంత ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై సైదుబాబు, ఏఎసచవతీతీచ రాజకుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.....



క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా....మార్కాపురం రైల్వే స్టేషన్ కు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ వాత్సవ్ ను కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేసిన ప్రయాణీకుల సంఘం అధ్యక్షుడు ఓరుగంటి మల్లిక్, మాజీ డీఆర్ సీసీ మెంబర్ షేక్ ఇస్మాయిల్, ప్రయాణికుల సంఘం ట్రెజరర్ కొప్పరపు శ్రీనివాసులు తదితరులు......

## మాజీ సీఎం వైయస్ జగన్?ను మర్యాదపూర్వకంగా కలిసిన వెలిగండ్ల వైస్ ఎంపీపీ పుష్ప మేరీ

### కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతంపై చర్చ.....



కనిగిరి, జనవరి 21, క్రైం కౌంటర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని వెలిగండ్ల మండలం వైస్ ఎంపీపీ తాతపూడి పుష్ప మేరీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వెలిగండ్ల మండలం, కనిగిరి నియోజకవర్గానికి సంబంధించిన ప్రస్తుత పరిస్థితులు, ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలపై విస్తృతంగా చర్చించినట్లు వెలిగండ్ల మండలం వైస్ ఎంపీపీ తాతపూడి పుష్ప మేరీ తెలిపారు. ముఖ్యంగా నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై జగన్?తో అభిప్రాయాలు పంచుకున్నట్లు వెల్లడించారు.గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ కార్యకర్తలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని, ప్రజల పక్షాన నిలిచే విధంగా పార్టీ కార్యక్రమాలు చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి సూచించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ భేటీ పార్టీ శ్రేణులకు ఉత్సాహాన్ని కలిగించిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు.



## విద్యుత్ షాక్ ఘటన మానవత్వానికి చాటుకున్న వైయస్సార్సీపి 17వ బ్లాక్ ఇన్చార్జ్ షేక్ కరీముల్లా

క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా....మార్కాపురం పట్నం లో ని 17వ బ్లాక్ కు చెందిన ఆటో డ్రైవర్ లేట్ షేక్ నిజాం , కుమారుడు షేక్ ఖాసీం అనే యువకుడికి విద్యుత్ షాక్ తగిలిన దుర్ఘటన అందరినీ కలచివేసింది.

ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన వారు షేక్ కరీముల్లా. బాధిత యువకుడికి తక్షణ సహాయం కోసం దాతల సహకారంతోరూ.50,000 నగదు సహాయం అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారుఇంకా ఈ కుటుంబానికి సహాయం అవసరం ఉంది.మన ప్రాంతంలోని దాతలు, స్నేహితులు, నాయకులు ముందుకు వచ్చివారి శక్తికి తగ్గట్టు ఆర్థిక సహాయం అందించాలి అని మనస్ఫూర్తిగా కోరుతున్నాం.ఇలాంటి కష్టకాలంలో మనం అందరం కలసి నిలబడితేనే బాధిత కుటుంబానికి నిజమైన బలం అవుతుంది.బాధిత యువకుడు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ప్రార్థిద్దాం. ...

## సా శీస్కృతిక కార్యక్రమాలు పెంచాలి



ఒంగోలు క్రైశీకౌంటర్ ప్రతినిధి,ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలకు దగ్గర అయ్యేలా చూడవలసిన అవసరం ఎంతైనా ఉందని సాహిత్య సంస్థల నిర్వాహకులు ఆదిలీల ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆదినారాయణరావు అన్నారు. ఒంగోలులో వారు వివిధ జాతీయ సంస్థల ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం జరిపారు. ఈ కార్యక్రమంలో ఎల్సిఈఎస్ కళానిలయం జాతీయ సెక్రెటరీ బుచ్చేస్వర రావు వోవా వాటర్ సీఈవో విద్యాధరరావు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు మంగళదీప్ షో రూమ్ అధినేత కాశీ విశ్వనాథ్ తదితరులు ఉన్నారు. ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావన ఉండాలనే అప్పుడే మంచి విలువలు పెరుగుతాయని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరిలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచన పెరగాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు .ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల పట్ల మక్కువ చూపాలని అన్నారు. ఎల్సిఈఎస్ కళానిలయం జాతీయ సెక్రెటరీ బుచ్చేశ్వర్ రావు మాట్లాడుతూ పండుగలు సమయంలోనే కాక ఇతరత్రా కార్యక్రమాల్ ప్రజలలో చైతన్యం రావాలంటే ప్రతి కుటుంబంలో విలువలు సాంప్రదాయం పట్ల గౌరవం కలిగేలా పిల్లలకు కొత్త విషయాలు విలువలతో కూడిన మాటలు నేర్పాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు .పిల్లలకు బాల్యం నుండి చదువుతోపాటు ఆధ్యాత్మిక భక్తి భావం పెరిగేలా చూడాల్సిన అవసరం కూడా ఉన్నదని వివరించారు. విద్యాధరరావు మాట్లాడుతూ సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయని అందుకోసం ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని అన్నారు. ప్రతి ఒక్కరు విలువలతో కూడిన ఆలోచనలు వచ్చినప్పుడే మంచి సమాజం మంచి కుటుంబం తయారవుతుందనీ తెలిపారు. కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు దేవాలయాలు పట్టణాలలో మంచి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ దిక్సూచి ఇలా పనిచేస్తున్న వారందరూ మంచి సంప్రదాయాన్ని గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం ఆదినారాయణ దంపతులు ఒంగోలు శ్రీగిరి దేవస్థానం ను సందర్శించి అనంతరం లాయర్పేటలోని సాయిబాబా గుడి దర్శనం చేసుకున్నారు.

## కంభం రైల్వే స్టేషన్‌లో రాజ= జనరల్ మేనేజర్‌తో మైనారిటీ యువ నాయకుడు ఇర్ఫాన్



**క్రైమ్ కౌంటర్ న్యూస్... మార్కాపురం జిల్లా....**కంభం రైల్వే స్టేషన్?కు వచ్చిన సౌత్ సెంట్రల్ రైల్వే (రాజ=) జనరల్ మేనేజర్ లిశ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ.ని మైనారిటీ యువ నాయకుడు షేక్ ఇర్ఫాన్‌లి . మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా షేక్ ఇర్ఫాన్ . శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ కి మా ప్రాంత ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కొన్ని కీలక సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లారు మా ప్రాంతం నుంచి భారత సైన్యంలో మరియు పలు కేంద్ర సర్వీసులలో అనేక మంది ప్రజలు పనిచేస్తున్నారు. వారి సౌకర్యార్థం పలు రైళు కంభం రైల్వే స్టేషన్?లో నిలుపుదలకు అనుమతి ఇవ్వాలని కోరారు.గతంలో కంభం రైల్వే స్టేషన్?లో ఉండేవి ప్యాకింగ్ సర్వీసును పునరుద్ధరించాలని, ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించాలని +వీ . ని ఇర్ఫాన్ విజ్ఞప్తి చేశారు.....

## మేరగావ్ మేరీ ధరోవర్ కార్యక్రమము



**వలేటివారిపాలెంక్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** మండలంలోని మన గ్రామము - మన సంస్కృతి సర్వే (ఎంజీఎండీ) పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ, సాంస్కృతిక మంత్రిత్వ శాఖలతో కలిపి దేశవ్యాప్తంగా ఉన్న 6.32 లక్షల గ్రామాల సాంస్కృత సమాచారాన్ని నమోదు చేసి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన మేరా గావ్ మేరి ధరోహర్ నవీకరించే ప్రక్రియను సులభతరం చేయలని వుద్దేశముతో ఈ డాక్యుమెంటేషన్ కార్యక్రమము బుధవారం జరిగింది.ఇందులో భాగంగా లిఎంజీఎం డిపోర్టల్ లో పురాతన కట్టడాలను,కోటలను,పురాతన దేవాలయాలు ను, మౌఖిక సంప్రదాయాలు, ఆచారాలు ,నమ్మకాలు, చారిత్రక ప్రాధాన్యత, ప్రముఖ వ్యక్తులు ,ప్రసిద్ధ కళాకారులు, కళారూపాలు, సాంప్రదాయ వంటకాలు, ఆభరణాలు, జాతరలు పండుగలు వంటి భౌతిక పరమైన అబౌతికమైన సాంస్కృతిక వారసత్వాల అంశాల విస్తృత సమాచారం పొందుపరచడంజరుగుతుంధఇందులో భాగంగా

మండల కేంద్రమైన వలేటివారిపాలెం గ్రామపంచాయతీ , చుండి గ్రామపంచాయతీ పరిధిలోని పురాతన కట్టడాలను ,పురాతన దేవాలయాలను చుండి సంస్థానమును సందర్శించారు. జరిగినది, సదరు సందర్శనలో జనార్ధన స్వామి పురాతన దేవాలయమును అక్కడ ఉన్న శాసనాలను, ఏకశిలా ధ్వజస్తంభమును వీక్షించడం జరిగింది . తదనంతరం ఆంజనేయ స్వామి వారికి స్వప్నంలో శ్రీ లక్ష్మీనరసింహ వారు సాక్షాత్కరించుట శ్రీ స్వామి వారు స్వయంభుగా వెలిచి ఉన్నటువంటి స్వయంభు ఆంజనేయ స్వామి దేవాలయమునుసందర్శించారు.రెడ్డి రాజులు కందుకూరు రాజ్యమును ఏర్పరచుకొని చుండిని రాజధానిగా చేసుకొని పరిపాలిస్తున్న కాలం నాటి శివాలయము, నీటి కోనేరును ను పరిశీలించారు. చుండి సంస్థానాధీసులు అయిన ఆరవతరం వారసులు అయిన శ్రీయుత రాజా అంకమ్మ నాయుడునుకలిశారు.ఇందులో వారి కోటని, ఖజానాను, వారి తాతలు వాడినటువంటి వస్తువులను,పురాతన ఆయుధాలు, ఫోటోలని ప్రదర్శించారుఈ కార్యక్రమంలో లిమేరీ గావ్ - మేరీ ధరోహర్ కందుకూరు, కొండేపి నియోజకవర్గ నోడల్ ఆఫీసర్/ పొన్నలూరు ఎంపీడీఓ పి. సుజాత , వలేటివారిపాలెం మండలం ఎంపీడీవో వై శంకర్ రావు ఏవో నరేంద్ర దేవ్ , డిప్యూటీ ఎంపీడీఓ ఎం.వి. నారాయణ , జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీయూ ఎంపీడీవోరాంబాబు చుండి పంచాయతీ కార్యదర్శి రవి ,పొన్నలూరు మండలం డిప్యూటీ ఎంపీడీఓ నారాయణ,పంచాయతీ కార్యదర్శిలు రవి, భారతి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## పొగాకులో అన్య పదార్థాల నిర్మూలన శిక్షణ కార్యక్రమం



**లింగ సముద్రం క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**పొగాకు బోర్డు రెండవ వేలం కేంద్రం పరిధిలోని లింగసముద్రం మండలం లోని తిమ్మారెడ్డి పాలెం గ్రామంలో ఆకు రెలుపు, క్యూరింగ్, గ్రేడింగ్ పొగాకులో అన్య పదార్థాల నిర్మూలన అంశాలపై రైతులకు , సిబ్బంది కి శిక్షణా కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వేలం నిర్వహణ అధికారి చంద్ర శేఖర్ మాట్లాడుతూ అడుగు ఆకులు వొదిలేసి పక్వానికి వచ్చిన వాటిని మాత్రమే రెలచాలి అని అన్నారు. ఆకు అల్లిక సమయం లో టార్పాలిన్ పట్టాలు విడిగా ఉపయోగించాలని చెప్పారు.. గ్రేడింగ్ సమయం లో బుట్టలను అందు బాటులో ఉంచుకొని అన్యపదర్దాలను అందులో వేయాలని చెప్పారు. బారన్ లో కురోమీటర్ వినియోగించాలని దీనివలన అగ్ని ప్రమాదాలను నివారించ వచ్చని తెలిపారు . బ్యారెన్ లో క్యూరింగ్ సమయం లో తీసుకోవలసిన మెలుకువలు, జాగ్రత్తలను గురించి తెలియజేశారు. అనంతరం పొగాకు తోటలు పరిశీలించారు. పొగాకు బెల్లు తొక్కేతపుడు జాగ్రత్త వహించాలని తేమ లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐటీసీ మేనేజర్ విజయ్ కుమార్ , జిపిఐ మేనేజర్ ఉన్నం శ్రీను, పొగాకు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి! ఎంవిఐ అనిల్ కుమార్






**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా పట్టణంలోని ఎన్ టి ఆర్ సర్కిల్ లో ఆటో డ్రైవర్లు మోటార్ సైకిల్ వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జె అనిల్ కుమార్ మాట్లాడుతూ రహదారి భద్రత పట్ల ప్రతి ఒక్క వాహనదారుడు అవగాహన కలిగి ఉండి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని తెలియ జేశారు . తల్లిదండ్రులకు రవాణా శాఖ తరపున ముఖ్య విజ్ఞప్తి ఏమనగా మైనర్ బాలికలకు వాహనం ఇవ్వకుండా ఉండాలని డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతే వాహనం ఇవ్వాలని చెప్పారు. మైనర్లకు డ్రైవింగ్ ఇచ్చిన వాహన యజమానులు, తల్లిదండ్రులు కేసులలో భాగస్వామ్యం అవుతారని తెలిపారు. ఒకవేళ మైనర్ తెలియక ప్రమాదాలకు కారణమైతే ఇన్సూరెన్స్ రాకుండా పోతుందనే విషయాన్ని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు 18 సంవత్సరాల పైబడిన పిల్లలకు డ్రైవింగ్ లైసెన్సును పొందిన తరువాతనే వాహనం నడపాలనితెలిపారు. రెండు రోజుల క్రితం జరిగిన ఒక దురదృష్ట కారణమైన సంఘటన కందుకూరు టౌన్ కానిస్టేబుల్ డ్యూటీ లో ఉంది వాహనము మీద పోవుచుండగా మితిమీరిన వేగంతో ఇంకో వాహనం ఢీకొనడం వలన తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మరణిం చారని చెప్పారు.ఇది చాలా బాధాకరమైన సంఘటనని ఇకపై ప్రతి ఒక్కరు కూడా దయచేసి మితిమీరిన వేగంతో వాహనం నడుపు రాదని, హెల్మెట్ ధరించి వాహనం నడపాలనితెలిపారు.

## కానిస్టేబుల్ కుసాజిద్ కు గన్ నివాళి

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**మృతి చెందిన కానిస్టేబుల్?కు సాజిద్ కు పోలీసు శాఖ గన్ సల్యూట్?తో ఘనంగా గౌరవ నివాళి అర్పించింది. పోలీసు అధికారిక లాంఛనాల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో మూడు సార్లు గన్ సల్యూట్ ఇవ్వగా, సహచర పోలీసులు నిశబ్దంగా నిలబడి బుధవారంచివరి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఉన్నతాధికారులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. విధి నిర్వహణలో చూపిన అంకితభావాన్ని గుర్తు చేసుకుంటూ అధికారులు ఆయన సేవలను కొనియాడారు.గన్ సల్యూట్?తో సాగిన ఈ చివరి నివాళి కార్యక్రమం అందరినీ భావోద్వేగానికి గురి చేసింది. ఈ కార్యక్రమంలో డిఎస్పి సిహెచ్ బాలసుబ్రమణ్యం, సి ఐ అన్వర్ భాషా, పట్టణ ఎస్ ఐ శివ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి పన్నును వసూలు చేయాలి! ఎంపీడీవో వై శంకర రావు



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి**, మండలంలోని శాఖవరం సచివాలయం ను ఎంపీడీవో వై.శంకర రావు బుధవారం తనిఖీ చేశారు. చుశీడి సచివాలయము పరిశీలన,ఇంటి పన్ను వసూలు, యు ఎఫ్ ఎస్ సర్వే, సిటిజన్ ఈ కె వై సి తదితర వాటిని గురించి సదరు సర్వే లను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందినీ ఆదేశించారు. ఇంటి పన్నుచాలా వెనుక బడి ఉందని పబ్లిక్ అందుబాటులో వున్న సమయంలో ఇళ్ల వద్దకు వెళ్లి వసూలు చేయాలని సిబ్బందికి ఆదేశాలను జారీ చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఈ కేవైసీ చేయించుకోవాలి.. ఏవో కె వి శేషారెడ్డి



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి**,మండలం లోని కొండసముద్రం రైతుసేవ కేంద్రం లో జెడ్.ఉప్పలపాడు గ్రామములో పొలంపిలుస్తుంది కార్యక్రమశీ బుధవారం జరిగింది మండల వ్యవసాయ అధికారి కె వి శేషారెడ్డి రైతులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ గ్రామం లోని రైతులందరు రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా ప్రతి పంటను ఈ పంట లో నమోదు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయశాఖ వెబ్సైటు లో తమ పంట వివరాలు రైతులు చూసుకొని వారియొక్క ఈ కె.వై.సి చేయాలనీ కోరారు. . ప్రతి రైతు రైతు గుర్తింపు కార్డు కార్డు కోసం తమ రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలని కోరారు . ఈ కార్యక్రమం లో ,సాంకేతిక వ్యవసాయ అధికారి మధు, వ్యవసాయ సిబ్బంది హరికృష్ణ రెడ్డి , రవికుమార్ , గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అభినందన సభ

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**రంగోత్సవం 2026 జానపద నృత్యంలో ప్రథమ బహుమతి సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు సిహెచ్. మోక్ష, ఆర్ శృతి, కె అమృతవర్షిణి, జి సాయి వైష్ణవి బంగారం భవ్యశ్రీ 8 వ తరగతి బాలికలు జిల్లా స్థాయి రంగోత్సవ ఉత్సవాలు 2026 ఘనంగా డైట్ మైనంపాడులో బుధవారం జరిగాయి. .జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఇందులో జానపద నృత్య విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ కందుకూరు విద్యార్థినిలు రంగోత్సవం పోటీల్లో అద్భుతమైన ప్రతిభను చూపి రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అవ్వడం చాలా ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయురాలు కె .ద్వారక రాణి తెలిపారు. వీరికి శిక్షణను అందించి విజయానికి తోడ్పడిన ఎం ఖాసిం మ్యూజిక్ టీచర్ ను పాఠశాలప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయురాలుఉపాధ్యాయులు అభినందించారు.



